




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 327 శుక్రవారం 22-11-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## ఇది మీ ప్రభుత్వం..

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం**

**గత ప్రభుత్వానిది ఎప్పుడూ గడీల పాలన**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**తొలి సమయం,హైదరాబాద్,నవంబర్21:** ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకోసమే ముఖా ముఖీ కార్యక్రమం కి వచ్చామని తెలిపారు. ప్రలజావాణితో పాటు.. పార్టీ భావజాలం నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను, ఇబ్బందులను తెలుసుకు నేందుకు ఈ కార్యక్రమం తీసుకువ చ్చామని చెప్పారు. గత ప్రభుత్వం ఎప్పుడూ గడీల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని అన్నారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తోందని చెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు 40 శాతం పెంచి అందిస్తున్నామని వెల్లడిం చారు. అనేక పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేం దుకు ప్రభుత్వం రాగానే ప్రక్షాళన చేసి 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు సరిగ్గా నిర్వహి రాలేక గాలికి వదిలేశారని విమర్శించారు. కుటిల ప్రయత్నాలను తట్టుకొని ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీని ప్రభుత్వం కట్టనుందని చెప్పారు. మహిళా సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నామ న్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు. 60 లను అడ్వాన్స్ టెక్నాలజీ తో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని చెప్పారు. ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని, కుల గణన చారిత్రాత్మక విజయమని అన్నారు. దేశానికి తెలంగాణ మోడల్ గా కుల గణన నడుస్తుందని తెలిపారు. కుల గణనను అడ్డుకోవాలని దోపిడీ దారులు ప్రయత్నం చేస్తున్నారని, వనరులు ప్రజలకు సమానం చేస్తామని హామీ ఇచ్చారు.

## మూసీ పునరుజ్జీవం నుంచి

# వెనక్కి తగ్గం



**ఎన్ని శక్తులు అడ్డుపడినా పూర్తి చేస్తాం**


**హైదరాబాద్‌ను ప్రపంచస్థాయికి తీసుకు వెళతాం**

**ఎక్స్ వేదికగా స్పష్టం చేసిన సిఎం రేవంత్**

**తొలి సమయం, హైదరాబాద్,నవంబర్21:** మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా పక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.'నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి..నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్ధకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్థికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో సీఎం రేవంత్ ఓ పోస్ట్ చేశారు. కాగా.. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ.. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమిషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్ఎస్ అంటోందని, ఈ మూసీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావోద్వేగానికి లోనయ్యారు. 'రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేపట్టి.. రూ.25 వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నామంటున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 25న బిఆర్ఎస్ గిరిజన రైతు ధర్నా

**అనుమతించిన రాష్ట్ర హైకోర్టు**



**తొలి సమయం హైదరాబాద్,నవంబర్21:** మానుకోటలో నిర్వహించ తలపెట్టిన బీఆర్ఎస్ గిరిజన రైతు ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 25వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ధర్నా చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మంది రైతులతో ధర్నాకు అనుమతి లభించింది. అయితే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గిరిజన రైతు ధర్నా వాస్తవానికి గురువారం చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. కానీ పోలీసులు అనుమతించలేదు. దీంతో గిరిజన రైతు ధర్నాకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ధర్నాకు అనుమతి ఇవ్వకపోగా.. మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో అన్ని వీధుల్లో జిల్లా ఎస్పీ సుదీర్ రామనాథ్ కేకన్ ఆధ్వర్యంలో పోలీసుల బలగాలు కవాతు నిర్వహించాయి. ప్రజా పాలనలో కనీసం ధర్నా చేయడానికి కూడా అనుమతించని ప్రభుత్వ తీరుపై బిఆర్ఎస్ భగ్గుమన్నది. ఇలాంటి ధోరణులు ప్రజాస్వామ్యానికి మంచివి కాదని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో ధర్నా కోసం హైకోర్టును బిఆర్ఎస్ ఆశ్రయించింది.

## రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్

# రాజకీయాలు

**గుంట భూమిని కబ్జా చేసినట్లు రుజువు చేయగలవా**

**కబ్జాల చరిత్ర మీదే అంటూ హరీష్ రావు ఘాటు విమర్శలు**



**తొలి సమయం, సంగారెడ్డి,నవంబర్21:** బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు సీఎం రేవంత్ రెడ్డితెరలేపుతున్నాడని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని సీఎం చేసిన తప్పుడు ఆరోపణలపై ఘాటుగా స్పందించారు.గురువారం అందోల్ మండలం మాసాన్‌పల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగనాయక సాగర్ దగ్గర ఇరిగేషన్ భూములను కబ్జా చేశానని నాపై రేవంత్ రెడ్డి తప్పుడు ఆరోపణ చేశాడు.పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపిస్తుంది అన్నట్లు కబ్జాలు చేసే చరిత్ర నీదని ధ్వజమెత్తారు. రైతుల పట్టా భూములను ధరణి ద్వారా13 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు వివరించారు. ఒక గుంట కానీ, ఒక ఎకరా కానీ ఇరిగేషన్ భూమి కానీ, ప్రభుత్వ భూమి కానీ తీసుకున్నట్టు నా చరిత్రలో లేదని స్పష్టం చేశారు.

## డిసెంబర్ 9వ తేదీ నుంచి
## శాసనసభ సమావేశాలు

**పలు బిల్లుల ఆమోదం కోసం ప్రభుత్వం కసరత్తు**



**తొలి సమయం, హైదరాబాద్,నవంబర్21:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయని ప్రభుత్వం వెల్లడించింది సమావేశాల్లో పలు కీలక చట్టాల ఆమోదానికి రేవంత్ సర్కారు సన్నద్ధం చేస్తోంది. ఆర్ఓఆర్ చట్టాన్ని ఆమోదించాలని చూస్తోంది. రైతు, కులగణన సర్వేపై కూడా సమావేశాల్లో చర్చించే అవకాశం కనిపిస్తోంది. అసెంబ్లీ సమావేశాలతో పాటు మంత్రివర్గ విస్తరణ మీద కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది.

## అదానీతో అనుబంధం

# దేశానికే అవమానం

**అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు**

**విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్..**

**మహిళలను కోటీశ్వరులను చేస్తాడట**

**వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు**

**సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు**




**తొలి సమయం, హైదరాబాద్,నవంబర్21:** అదానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యూఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు.దానీ గ్రూప్స్ అధినేత గౌతమ్ అదానీపై యుఎస్ అభియోగాలు నమోదయ్యాయి. కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడంతోపాటు ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధుల సమీకరణకు పాల్పడినట్లుగా న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆసక్తికర ట్వీట్ చేశారు. అగ్రరాజ్యం అమెరికానే మోసం చేయాలని చూసిన ఘనుడు.. భారత ప్రభుత్వ అధికారులకు లంచం ఇవ్వజూపిన మోసగాడని విమర్శించారు. అదానీతో కాంగ్రెస్, బీజేపీ అనుబంధం దేశానికి అవమానం, అరిష్టమన్నారు. రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఎంత ఇవ్వజూపిండో, మూసీలో అదానీ వాటా ఎంతో అంటూ ప్రశ్నించారు. ఇలాంటి మోసగాడికి.. దగాకోరుకా.. తెలంగాణలో పెట్టుబడుల అనుమతులు ఎలా ఇచ్చారంటూ మండిపడ్డారు. తక్షణం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలని.. అదానీతో చేసుకున్న చీకటి ఒప్పందాలు అన్నీ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆస్తులను కొల్లగొట్టే మీ కుయుక్తులలో మీ భడే భాయ్ వాటాఎంత ? మీ అదానీ భాయ్ వాటా ఎంత? మీ హైకమాండ్ వాటా ఎంత? అంటూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా నిలదీశారు.గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్‌తో పాటు మరో ఏడుగురిపై అభియోగాలు నమోదయ్యాయి. అదానీ, అనుబంధ సంస్థలు 20 సంవత్సరాల్లో రెండు బిలియన్ డాలర్ల లాభం పొం సోలార్ పవర్ ప్లాంట్ ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు 265 మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వ జూపినట్లుగా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అమెరికాతో పాటు ఇంటర్‌నేషనల్ ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి నిధులను సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించారని అభియోగాలు మోపారు.అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా కంపెనీ మూడు బిలియన్ డాలర్లకుపైగా రుణాలు, బాండ్లను సేకరించినట్లుగా న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకుపైగా సేకరించినట్లుగా ఆరోపించింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించలేని రేవంత్.. మహిళలను కోటీశ్వరులను చేస్తాడట అంటూ మండిపడ్డారు. రోజుకో గురుకుల పాఠశాలలో ఆహారం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నడూ లేనిది గురుకుల పాఠశాల్లో ఇప్పటి వరకు 40 మందికి పైగా విద్యార్థులు మరణించారని చెప్పారు. పిల్లలు పిట్టల్లా రాలుతుంటే దిద్దుబాటు చర్యలు తీసుకోకుండా వేదికల మీదికెక్కి పిట్టలదొర మాటలు చెబుతున్నాడని విమర్శించారు. తల్లికి బువ్వ పెట్టనోడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయించాడట అని ఎద్దేవా చేశారు. దవాఖానల్లో విద్యార్థులు, చెరసాలలో రైతన్నలు, ఆందోళనలో నిరుద్యోగులు.. జాగో

## ఆదానీని తక్షణమే
# అరెస్ట్ చేయాలి

**సెబీ చీఫ్ మాధబి పురి బచ్‌పైనా విచారణ జరిపించాలి**

**ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్**

**న్యూఢిల్లీ,నవంబర్21:** లంచం ఆరోపణలపై అమెరికాలో కేసు నమోదైన అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీని తక్షణమే అరెస్ట్ చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సెబీ చీఫ్ మాధభి పురీ బచ్‌పైనా విచారణ జరిపించాలన్నారు. ఈ మేరకు గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా ప్రధాని మోదీపై మరోసారి విమర్శలు ఎక్కుపెట్టారు. అమెరికా, భారత చట్టాలను అదానీ ఉల్లంఘించారనే విషయంపై ఇప్పుడు స్పష్టత వచ్చిందని రాహుల్ గాంధీ అన్నారు. మోదీ, అదానీల బంధం భారత్‌లో ఉన్నంత వరకే సురక్షితమన్నారు. తాజా ఆరోపణలపై తక్షణమే జేపీసీతో విచారణ జరిపించాలన్నారు. శీతకాల సమావేశాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతామన్నారు. తన అవినీతి ద్వారా దేశ ఆస్తులన్నీ అదానీ కొల్లగొట్టారని ఆరోపించారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేసి విచారిస్తే విషయాలన్నీ బయట పడతాయని అన్నారు. ఆయనను రక్షిస్తున్న సెబీ చీఫ్‌ను ఆ పదవి నుంచి తొలగించి ఆమె పైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లంచం ఆరోపణలు ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సంబంధం లేకుండా విచారణ జరిపించాలని రాహుల్ గాంధీ కోరారు. 'అదానీ అరెస్టు కాదని, ఆయనపై విచారణ జరగదని నేను గ్యారంటీ ఇస్తాను. ఎందుకంటే ఆయన్ను మోదీ కాపాడుతున్నారు' అని రాహుల్ గాంధీ ఆరోపించారు.



# యాదవుల ఐక్యతను చాటే సమారాధన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**మేకల మల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్, వెన్నపూసల సీతారాములు**



**తొలి సమయం ఇల్లందు నవంబర్ 21:**
ఈనెల 24 న యాదవ బంధుమిత్రుల వన సమారాధన కార్యక్రమం చెరుకూరి మామిడి తోట ఖమ్మంలో జరుగుతుందని, యాదవుల ఐక్యతను చాటుకునే ఈ కార్యక్రమంలో ప్రతి యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు యాదవ్ లు పిలుపునిచ్చారు.గురువారం నాడు యాదవ బంధు మిత్రుల ప్రచార జాత కార్యక్రమం కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలంలో జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవులు భారీ ఎత్తున పాల్గొని పంపిణీ చేశారు.అనంతరం మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన మన హక్కులు సాధించుకోవాలంటే వర్గాలకతీతంగ, ఐక్యం కావలసిన అవసరం ఉన్నదని,వారు అన్నారు పేద,ఉన్నత అనే తేడా లేకుండా సహపంక్తి భోజనం చెయ్యాలి అన్నారు మన నాయకుల ప్రసంగాలతో చైతన్యం పొందాలి అన్నారు , ఒకప్పుడు చట్టసభలలో మేజర్ గా ఉన్న మనం ఈరోజు మైనారిటీ లో కూడా లేకపోవడం మన దురదృష్టమని వ్యాఖ్యానించారు. ప్రతి యాదవ కుటుంబం విధిగా పాల్గొనాల్సిందిగా వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లె బోయిన శ్రీనివాస్, పొదిల సతీష్, మెండే వెంకటేష్, సోమనబోయిన లింగయ్య, మొరిమేకల నాగేశ్వరరావు, బాలిని శ్రీశైలం పల్లెబోయిన శ్రీనివాసరావు బుర్ర మమత, భారీ సురేష్ కాంసాని గురవయ్య వట్టే నాగేశ్వరరావు వాగదాని కన్నయ్య, బట్టు మల్లయ్య మన్నే కోటేశ్వరరావు, మన్నే శ్రీను, గొలుసు రవి కూరాకుల నాగేశ్వరరావు, చిలకల లింగయ్య, పూజల బుచ్చయ్య చిన్నబోయిన వీరబాబు మరియు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు సంక్షేమ ఫలాలు అందించడంలో ప్రభుత్వాలు విఫలం

**ప్రెస్ క్లబ్ అశ్వరావుపేట ప్రెసిడెంట్ జి రాఘవేంద్రరావు**




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట నవంబర్ 21:**
నియోజకవర్గంలో ఐక్యత ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది ఈ సందర్భంగా జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని, ఐక్యత ప్రెస్ క్లబ్ అశ్వరావుపేట అధ్యక్షులు జి రాఘవేంద్రరావు అన్నారు. ఎన్నికల ముందు జర్నలిస్టు సంక్షేమానికి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించటం పరిపాటి అయిందని అన్నారు . గురువారం వినాయకపురంలోని చిలకలగండి ముత్యాలమ్మ వారి దేవస్థానం ఆవరణలో జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశంలో అనేక విషయాలు ఏకరువు పెట్టారు గత బిఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో పది సంవత్సరాలు ఎదురు చూసిన జర్నలిస్టులకు నిరాశే ఎదురైందని అన్నారు మార్పు కోసం అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సంక్షేమాన్ని విస్మరించి జర్నలిస్టుల ఆశల మీద నీళ్లు చల్లిందని అన్నారు రెండోసారి ప్రభుత్వం వస్తే జర్నలిస్టుల సంక్షేమాన్ని చూస్తామంటూ స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు ఒకవైపు మీడియా గొప్పల గురించి బాకాలు ఊదుతున్న ప్రభుత్వాలు, సంక్షేమం వచ్చేసరికి దాటవేస్తున్న పరిస్థితులే పునరావృతం అవుతున్నాయని అన్నారు జర్నలిస్టులంతా ఐక్యంగా ఉద్యమించి హక్కులు సాధించుకోవాలని అన్నారు అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఐక్యత ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జి ఉదయరాఘవేంద్ర, ఉపాధ్యక్షులుగా కూన చిన్నారావు, జి నవీన్, డి చంటి, ప్రధాన కార్యదర్శిగా కూనా దుర్గారావు, సహాయ కార్యదర్శులుగా మడకం వెంకన్న బాబు, శివశంకర్, కే ఉదయ్, కోశాధికారిగా చిన్నంశెట్టి వెంకట నాగబాబు, కార్యవర్గ సభ్యులుగా గన్నవరపు రాజారావు, టి మధు, బి రాము, ఆకుల శ్రీను, నారం దిలీప్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది.


# జర్నలిస్టుల సంక్షేమానికి ఉద్భవించిందే డీజేయూ

**డీజేయు ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా వేదికగా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ తరగతులు**

**ఇళ్ల స్థలాలు సాధనే ధ్యేయంగా అడుగు ముందుకు**

**జర్నలిస్టుల హక్కుల సాధనకు ప్రత్యేక ఉద్యమం**

**డిజేయు జాతీయ కన్వీనర్ బి. లక్ష్మీనర్సింహా**




**తొలి సమయం కొత్తగూడెం భద్రాద్రి నవంబర్ 21:**
కొత్తగూడెం జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి డీజేయు యూనియన్ కృషి చేస్తుందని సీనియర్ పాత్రికేయులు సీమకుర్తి రామకృష్ణ అన్నారు. జిల్లా కేంద్రం కొత్తగూడెం టిఎస్ యూటిఎఫ్ కార్యాలయంలో సీమకుర్తి రామకృష్ణ అధ్యక్షతన కో-ఆర్డినేటర్స్ చెంగపోగు సైదులు, అఫ్జల్ పఠాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన డెమొక్రటిక్ జర్నలిస్ట్ యూనియన్(డిజేయు) జాతీయ కన్వీనర్ లక్ష్మి నరసింహ మాట్లాడుతు.. జర్నలిస్టుల నైపుణ్యతను వెలికి తీసేందుకు డీజేయు ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ తరగతులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వేదికగా త్వరలోనే ఏర్పాటు చేస్తామని అన్నారు జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇళ్లు, ఇళ్ల స్థలాల సాధన లక్ష్యంగా అడుగు ముందుకు వేస్తున్నామన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం చేసేందుకు డీజేయు సిద్ధంగా ఉందన్నారు. గతంలో జర్నలిస్టుల కోసం పనిచేసిన యూనియన్లు కాలయాపన చేస్తూ సంక్షేమాన్ని వీడిందని దీన్ని దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టుల కోసం డీజే యు ఉద్భవించింది అన్నారు. జర్నలిస్టులకు అవసరమైన ఇల్లు ఇళ్ల స్థలాలు సాధించేందుకు అర్హతలు బట్టి అక్రిడేషన్ కార్డుల మంజూరు, ప్రత్యేక శిక్షణ తరగతులు, తదితరవి ప్రణాళిక బద్ధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో డీజే యు ఆధ్వర్యంలో నిర్వహించనున్నామన్నారు. రానున్న రోజుల్లో జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి పని చేసే యూనియన్లను నమ్ముకోవాలని పిలుపునిచ్చారు. ఏ ఒక్కరి స్వలాభం కోసమో స్వార్థం కోసమో డీజే యు ఏర్పాటు జరగలేదని దేశవ్యాప్తంగా జర్నలిజం లో ఎంతో అనుభవం ఉన్న మేధావుల రూపకల్పనే డీజేయు అన్నారు. ప్రధానంగా దేశంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడిని ఎదుర్కొనేందుకు చట్టపరిధిలో పోరాడి ప్రత్యేక చట్టం తెచ్చేందుకు డీజేయు కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. యూనియన్ లో సభ్యత్వం ఉన్న పాత్రికేయులు ఆకస్మికంగా మరణిస్తే యూనియన్ నుండి 50 వేల రూపాయలను కుటుంబానికి అందివ్వడం జరుగుతుందని , ప్రమాదవశాత్తు యాక్సిడెంట్లో అంగవైకల్యం చెందిన జర్నలిస్టులకు ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలను సహాయం చేస్తుందని, ఆడపిల్ల కళ్యాణ నిమిత్తం 2 లక్షల రూపాయలను డిజెయు యూనియన్ అందిస్తుందని, డిజెయు యూనియన్ నుండి 15 లక్షల హెల్త్ భీమా అందివ్వడం జరుగుతుందన్నారు. సభ్యులకు అన్ని వేళలా యూనియన్ నాయకులు అందుబాటులో ఉంటు వృత్తిపరమైన సహాయ సహకారలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, మౌలాలి, లక్ష్మణ్ రావు, కృష్ణ, వెంకట్, వినోద్, సతీష్, హనుమంత్, శివ రామకృష్ణ, కవటం శ్రీనివాస్, ఉమాకాంత్, సురేష్, కంచు శ్రీనివాస్, ప్రసాద్, సురేందర్, అజ్మత్, ఇమాన్యూల్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ-ఏ లోకి మార్చాలి : నరెడ్ల రాజు



**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 21:**
ముదిరాజ్ కులస్తులను బీసీ-డి గ్రూపు నుంచి బీసీ-ఏ గ్రూపులోకి మార్చాలని ముదిరాజ్ కుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి నరెడ్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామంలో ముదిరాజ్ కుల సంఘం జెండాను ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ముదిరాజులకు సబ్సిడీపై, రాయితీలపై సంచార వాహనాలు, చేపల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి.. ముదిరాజ్ కులస్తులను అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు కృషి చేసిందని, అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ముదిరాజుల సంక్షేమానికి కృషి చేయాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## ఏసీబీ వలలో చిక్కిన ల్యాండ్ అండ్ సర్వేయర్ శాఖ సీనియర్ ఇంచార్జ్ డ్రాఫ్ట్ మెన్ జ్యోతి శర్మ బాయ్

**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్21:**



మహబూబాబాద్ సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ల్యాండ్ అండ్ సర్వేయర్ డిపార్ట్మెంట్ సీనియర్ ఇంచార్జ్ డ్రాఫ్ట్ మెన్ జ్యోతి శర్మ బాయ్ 20వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ పన్నిన వలలో చిక్కింది.ఏసీబీ అధికారుల వివరాలను అనుసరించి.. వరంగల్ కు చెందిన ఒక ఫిర్యాదుదారుడు మహబూబాబాద్ శివారు గుమ్ముడూరు ప్రాంతములో మూడు ఎకరాల ల్యాండ్ ను కొన్నారు. ఆ ల్యాండ్ పై ఏమైనా లిటికేషన్స్ ఉన్నాయా అనే కోణంలో %ు%1 కొరకు కలెక్టర్ కాంప్లెక్స్ మహబూబాబాద్ లో ఉన్నటువంటి ఇన్స్పెక్టర్ సర్వేయర్ ల్యాండ్ ఆఫీసులో అప్లై చేశారు. డిపార్ట్మెంట్ లోని డ్రాఫ్ట్ మెన్ సీనియర్ ఇంచార్జ్ జ్యోతి శర్మ బాయ్ ఫిర్యాదు దారుడి వద్ద 20వేల రూపాయలను లంచంగా అడిగింది.. లంచం ఇచ్చి పని చేసుకోవడం ఇష్టంలేని ఫిర్యాదుదారుడు ఏసీబీ ని ఆశ్రయించారు. ఒక సిస్టమేటిక్ ప్రాసెస్లో ఏసీబీ అధికారులు వలపన్నగా ఆమెను పట్టుబడింది అన్నారు ఏసీబీ అధికారులు:- ఎవరైనా లంచం అడుగుతే టోల్ ఫ్రీ నెంబర్ 1064 నంబర్ కు ఫోన్ చేసి అవినీతికి ఆడ్డుకట్ట వేసి ఏసీబీ అధికారులకు సహకరించాలి అని కోరారు.

## ఆదివాసీ ప్రజలకు అండగా..
## వారి సంక్షేమానికి కృషి చేస్తాం

**ఎన్ చంద్రభాను డీఎస్పీ ఇల్లందు**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 21:**




జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ బి రోహిత్ రాజు ఐపీస్ ఆదేశానుసారం బోడు పోలీస్ వారి ఆధ్వర్యంలో ఆదివాసీల సంక్షేమంలో భాగంగా గొత్తి కోయల గ్రామంలో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎన్ చంద్ర భాను మాట్లాడుతూ ఆదివాసీల సంక్షేమం మరియు వారి ఆరోగ్యమే మా ప్రధాన లక్ష్యం అన్నారు. మూఢనమ్మకాలు వదిలి ఆరోగ్యశాఖ వారు ఇచ్చే సూచనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు.చక్కటి పోషకాహారం తీసుకుంటూ మంచి ఆరోగ్యకరమైన జీవితం గడపాలనిఅన్నారు బాల్య వివాహాలు నేరం అన్నారు. అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు చేసుకోవాలని అన్నారు ఇద్దరు పిల్లలతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవాలని యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు సంఘవిద్రోహశక్తులకు పాల్పడ వద్దని అన్నారు ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని స్థానిక గొత్తి కోయలను కోరారు.. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ తాటి పాముల సురేష్ బోడు సబ్ఇన్స్పెక్టర్ శ్రీపి.శ్రీకాంత్ ఇండిజిని యస్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ ట్రస్ట్ వైద్యాధికారి డాక్టర్ బద్రు నాయక్ ఆరోగ్య విస్తరణ అధికారి దేవాహెల్త్ సూపర్వైజర్ పోరండ్ల శ్రీనివాస్ ధనసరి రాంబాబు అరుణాదేవి ప్రవంతి సారమ్మ పంచాయతీ కార్యదర్శి కోరం సునీల్ కుమార్ మాజీ ఎంపీటీసీ కొరస ఈశ్వరయ్య పటేల్ మహేష్ పాల్గొన్నారు.

# సమగ్ర కుల జనగణన చట్టం ముందు నిలిచేదిగా ఉండాలి

**బి.సిలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి**

**బి.సి కమీషన్ కు నివేదించిన ఆల్ ఇండియా ఒబిసి జాక్, తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం**



**తొలి సమయం వరంగల్ నవంబర్ 21:**
75 ఏండ్ల స్వాతంత్ర భారతంలో మొట్టమొదటి సారి చేపడుతున్న సమగ్ర బి.సి జనగణన చట్టం ముందు నిలిచేవిధంగా ఉండాలని, ఆ దిశగా బి.సి సమాజ సమస్యలను గుర్తించి, సమగ్ర కుల జనగణనకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చి తెలంగాణలో కుల జనగణన జరిపి తద్వారా స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసం చేసే ప్రయత్నాలకు బి.సి సమాజం పక్షాన ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మెన్ సాయిని నరేందర్, తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతీకుమార్ లు ధన్యవాదాలు తెలుపుతూ 35 డిమాండ్లతో కూడిన తన నివేదికను బి.సి డెడికేషన్ కమీషన్ కు అందించారు. గురువారం హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన బి.సి డెడికేషన్ కమీషన్ బహిరంగ విచారణలో పాల్గొని కమీషన్ ఛైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు కు నివేదికను అందించి ప్రసంగించారు. సమగ్ర కుల జనగణన జరపాలని ఆ జనగణన చట్టం ముందు నిలబడే విధంగా సమగ్రంగా ఉండాలని, కుల జనగణలో అతి ముఖ్యమైన సమాచారాన్ని సమగ్రంగా సేకరించాలని, బి.సిల సామాజిక, ఆర్థిక స్థితిగతులను స్పష్టంగా లెక్క వేయాలని, స్త్రీ, పురుషుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి గురించి లెక్కలు తీయాలని, విద్యార్హతలు, వృత్తి, స్వంత ఇల్లు, ఆస్తులు, మంచినీటి సౌకర్యాలు, వంట గ్యాస్ తదితర సౌకర్యాల అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని వారు కోరారు. భారతదేశానికి వెన్నుముకగా ఉన్న బి.సి సమాజం ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, పారిశ్రామిక ీకరణ తదితర సామాజిక మార్పులు, పాలకుల విధానాల వల్ల కుల వృత్తులు ధ్వంసమై బ్రతుక లేక బలిదానాలు చేసుకుంటున్నారని, ప్రధాన వృత్తులు ధ్వంసమైన నేటి తరుణంలో కుల వృత్తులను ఆధునీకరించి ఆయా కులాల ప్రజల ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం తోడ్పడాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడే వ్యవసాయ పట్టభద్రులను తయారు చేసి తద్వారా వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలని, ఉత్పత్తి రంగం నుండి సేవా రంగంలోకి మారిన వారికి నిత్యం పని దొరకక చాలీ చాలని వేతనాల వల్ల అప్పులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఉద్యోగాలు, ఉపాధి లేకపోవడంతో బి.సి యువత అసంఘటిత రంగంలో సేవ చేస్తుందని తెలిపారు. ప్రైవేటు విద్యా, వైద్య ఖర్చులతో నానాటికి పెరుగుతున్న జీవన ఖర్చులను భరించలేక అప్పుల పాలై కుటుంబాలను విడిచి పారిశ్రామిక నగరాలకు, విదేశాలకు వలసలు పోతున్నారని అన్నారు. ప్రైవేటీకరణలో కార్పొరీకరణ వల్ల పెద్ద మాల్స్ రావడం వల్ల చిరు వ్యాపారాలు, మధ్యస్థ వ్యాపారాలు, విద్యా సంస్థలపై ఆధారపడిన బి.సి సమాజం తీవ్రంగా నష్టపోతుంది. నిరుద్యోగ సమస్య బి.సి సమాజంలో ఎక్కువగా ఉందని నిరుద్యోగులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.

అభివృద్ధి పేరుతో విధ్వంసం జరిగి నిరాశ్రయులైన వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలని, గ్రామాల్లో ఉపాధి కరువై పట్టణాలకు వలస వచ్చి అడ్డ మీద కూలీలుగా బతుకుతున్నవారికి, నివాసం లేక, ఫుట్ పాత్ లపై జీవనం గడుపుతున్నారని అలాంటి వారికి ఆసరాగా నిలవాలని కోరారు. ప్రతి ఒక్కరికీ పౌష్టికాహారం అందించాలని. ప్రత్యేకించి గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు పౌష్టికాహారం అందించి ఆరోగ్య సమాజాన్ని నిర్మించాలని కోరారు. ఏ వర్గాల్లో లేని క్రిమీలేయర్ విధానాన్ని బి.సి లో ఎత్తి వేయాలని, జాతీయ న్యాయ కళాశాలల్లో, జుడీషియరీలో బి.సి లకు రిజర్వేషన్లు కల్పించాలని, బి.సి సమాజానికి నష్టం చేస్తున్న ఇ డబ్లు ఎస్ రిజర్వేషన్లను ఎత్తివేయాలని, చట్టసభల్లో బి.సి లకు జనాభా దామాషా ప్రకారం వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పోరాటం చేయాలని అన్నారు. బి.సి లు రాజకీయంగా ఎదగడం కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని, మంత్రి పదవుల్లో బి.సి లకు 50 శాతం కేటాయించాలని, పబ్లిక్ సర్వీస్ కమీషన్ల లాంటి నామినేటెడ్ పదవుల్లో 50 శాతం బి.సి లకు కేటాయించాలని డిమాండు చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో పొందుపరచిన అన్ని అంశాలను నిర్లక్ష్యం చేయకుండా అమలు చేయాలని. జాతీయ స్థాయిలో జరిగే జనగణనలో బి.సి జనగణన చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. అత్యంత వెనుకబడిన తరగతులు (ఎం బి సి), సంచార జాతుల స్థితిగతులను సర్వే పై ప్రత్యేక దృష్టి సారించాలి. కుల కార్పొరేషన్లను బలోపేతం చేయాలని, ఎం బి సి ల అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి విద్యార్థి నాయకులు గొల్లపల్లి వీరాస్వామి, ఒబిసి జాక్ నాయకులు నారాయణగిరి రాజు, మేరు సంఘం నాయకులు వెంకట్రాజ్యం, యాదవ సంఘం నాయకులు సిద్ధిరాజ్ యాదవ్, పెరిక సంఘం నాయకులు వడ్డే రవీందర్ వివిధ సంఘాల నాయకులు డేవిడ్, రమేష్, నయీమొద్దీన్, కత్తుల కవిత, వీరభద్రయ్య, ముదురుకోల విజయ్ కుమార్, ఆలకుంట్ల రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు

# సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**తొలి సమయం భూపాలపల్లి నవంబర్ 21:**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి మండలంలోని లికమలాపూర్, నాగారం, ఆజంనగర్, నందిగామ, దీక్షకుంట, పంబాపూర్, గొల్లబుద్ధారం, నేరేడుపల్లి, వజినేపల్లి, గొర్లవీడు, కొంపల్లి, ఎస్.ఎం కొత్తపల్లి గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొన్నారు.అనంతరం ఆయా కేంద్రాల వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులెవరూ దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. పేదలకు, రైతాంగానికి మేలు చేయాలని ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. రైతు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని, దేశంలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి రెండు లక్షల రుణమాఫీని చేసిందని గుర్తు చేశారు. సంక్రాంతి నుంచి పేదలకు, స్కూలు విద్యార్థులకు, హాస్టళ్లకు సన్న బియ్యం ఇవ్వబోతున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. గతంలో పనిచేసిన ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ రైతాంగాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు.బిఇదే రోజున మండలంలోని చికెన్ పల్లి గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పున: ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ నేతలతో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.

## బీసీ డేడికేషన్ కమిషన్ ఛైర్మన్‌కు వినతి పత్రం అందించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**- స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్**

**తొలి సమయం హన్మకొండ నవంబర్ 21**
కలెక్టరేట్ కు వచ్చిన బీసీ డేడికేషన్ కమిషన్ ఛైర్మన్ భూసాని వెంకటేశ్వర్ రావును బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్ మాట్లాడారు. తెలంగాణ రాష్టంలో ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు కేంద్రంలో అనేక ప్రభుత్వాలు మారినా, బీసీ సంఘాలు ఎన్నో నిరసనలు, ధర్నాలు చేసిన కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన పైన స్పందించలేదని, తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కామారెడ్డి మీటింగ్ లో ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఈ రాష్టంలో బీసీ కులగణన చేపట్టి దిగ్విజయంగా పూర్తి చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని బీసీ కులాలు, అన్ని బీసీ సంఘాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందని, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీ కులగణన పూర్తి అయ్యిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీల జనాభా దామాషా ప్రకారం వారికి వాటా కేటాయించాలని కోరారు. ఈడబ్ల్యుసి రిజర్వేషన్లను తొలగించాలని, చట్టసభలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ డెడికేషన్ కమిషన్ ఛైర్మన్ కు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం



ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కర్నె రవీందర్, సాగర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్ర కు సంఘీభావం తెలిపిన
# కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే



**తొలి సమయం హైదరాబాద్ డెస్క్ నవంబర్ 21:**
కేంద్ర సామాజిక న్యాయశాఖా మంత్రి ఆర్పిఐ పార్టీ చీఫ్ రాందాస్ అథ్వాలే మాలల మహాపాదయాత్ర కు సంఘీభావం తెలిపారు సిద్దిపేట శివారులో జరుగుతున్న పాదయాత్రలో రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్‌ను ఆయన వివరాలు తెలుసుకున్నారు. మంత్రిని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ శాలువాతో సన్మానించారు. తర్వాత 1000 కి. మీ పాదయాత్ర గురించి వివరించారు.యస్సీ వర్గీకరణ ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకునే విదంగా చర్యలు తీసుకోవాలని పిల్లి సుధాకర్ మనవి చేశారు.యస్సీ వర్గీకరణ పై సూప్రీంకోర్టు 9 మందితో కూడిన న్యాయమూర్తుల బెంచ్ ను ఏర్పాటు కోసం కేంద్రంన్ని కోరేలా చర్యలు తీసుకునేలా అగస్టు 1 న వెలువడిన యస్సీ వర్గీకరణ తీర్పు ను పునః సమిక్షించేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సవివరంగా విన్న మంత్రి అన్ని సమస్యలపై పరిష్కార మార్గం దొరుకుతుంది అన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి భైరి రమేష్, రాష్ట్ర ప్రదాన కార్యదర్శులు మేడి అంజయ్య, వెన్న రాజు, రాష్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగరావు, రాష్ట్ర పొలిట్ బ్యూరో ఛైర్మన్ ర్యాకం శ్రీరాములు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, రాష్ట్ర కో. ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి, రాష్ట్ర జైభీమ్ సైనిక్ దళ్ కన్వీనర్ అసాది పురుషోత్తం,రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకోటి రవికాంత్,రాష్ర కార్యదర్శులు బుట్టి సత్యనారాయణ, ఎలుక దేవయ్య, నాయకులు జక్కుల రాజు, మండల యాదగిరి,బాబు, కిషోర్, ఉదయ్, రాజు,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ విసి ప్రతాప్ రెడ్డిని కలిసిన జాతీయ అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్

**సెలక్షన్ కమిటీ ద్వారా నష్టపోయిన పీహెచ్డీ విద్యార్థులకు వెంటనే న్యాయం చేయాలి**



**తొలి సమయం వరంగల్ నవంబర్ 21**
గురువారం కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ భవనంలో యూనివర్సిటీ నూతన విసి ప్రతాపరెడ్డిని మర్యాదపూర్వకంగా జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జాతీయ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ టీం సభ్యులు, కలిశారు. అదే విదంగా శాలువా తో సన్మానం చేశారు ఈ సందర్భంగా వైస్ చాన్సులర్ తో పలు అంశాలపై చర్చించారు సెలక్షన్ కమిటీ, హెచ్ఓడి, డిన్ అండ్ ఫ్యాకల్టీ సోషల్‌సెన్స్,ద్వారా నియమించిన కొంతమంది విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని అన్నారు ద సమగ్ర విచారణ జరిపి నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని మనవి చేశారు. అదేవిధంగా తక్కువ మార్కులు వచ్చిన వారికి కొంతమందికి ఇవ్వడం జరిగిందని, అన్నారు, విద్యార్థుల తరపున అనేక రోజులు దీక్షలు చేసిన కొంతమంది వ్యక్తులకు ఇవ్వలేదని అన్నారు,అన్ని అవకతవకాలను వివరించారు జరిగింది, విద్యార్థులకు మంచి భోజనం సదుపాయం, మంచి వాతావరణం కల్పించి, హాస్టల్ వసతులు, విద్యార్థుల సమస్యలు, విద్యార్థిని విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు సకాలంలో అందించాలి అన్నారు మంచి పరిపాలన అందించాలని కోరారు, కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, జనరల్ సెక్రెటరీ మాచర్ల శ్రీనివాస్, ఎం యాకయ్య,దేశగాని అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ లైన్మెన్ ఐలయ్య
# దంపతులకు ఘన సన్మానం

**జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 21:**
రేగొండ మండలంలోని గుడాడ్ పల్లి గ్రామంలో శ్రీ సీతారామ, లక్ష్మణ మరియు ఆంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. కాగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విద్యుత్ శాఖ లైన్మెన్ భోగి ఐలయ్య-సునీత దంపతులు దేవాలయాన్ని సందర్శించి మొక్కులను సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు లైన్మెన్ భోగి ఐలయ్య-సునీత దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి.మెమొంటోను అందజేశారు.



## గో సేవ చేసే వారికి ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉండాలి

**మాజీ బోర్డు సభ్యుడు డాక్టర్ సతీష్ ఖండేల్వాల్**




**తొలి సమయం మహబూబాబాద్, నవంబర్ 21:** కోసేవ చేసే వారికి ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉండాలని మాజీ బోర్డు సభ్యుడు డాక్టర సతీష్ ఖండేల్వాల్ అన్నారు మధ్యప్రదేశ్ ఉజ్జయిని జిల్లా సుస్నేర్ లోని కామధేను గో అభయారన్యం మాల్వాలో జరుగుచున్న ఒక సంవత్సరపు వేద్ లక్షన్ గో ఆరాధన ఉత్సవాలలో భాగంగా 224 వ రోజున చునరీ యాత్రకు ముఖ్యఅతిథిగా హాజరైన ఇల్లందు వాసి సంఘసంస్కర్త తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాజీ జంతు సంక్షేమ బోర్డు సభ్యుడు గాయత్రి పరివార్ డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ హాజరై మాట్లాడుతూ... వేద్, అనితా ఖండేల్వాల్ మధ్యప్రదేళ్ లోని బైతుల్ కు చెందిన పూనం, మమత గిరీష్ ఖండేల్వాల్ తాళమేళాలతో సమస్త లోక కళ్యాణాన్ని ఆకాంక్షిస్తూ గోమాత భగవతి కు చునరి సమర్పించారు ఈ శుభ సందర్భంలో గోశాల నిర్వాహకులు స్వామి గోపాల్ నంద్ సరస్వతి మహారాజ్ జీ డాక్టర్ సతీష్ ఖండేల్ వాల్ కు గో ప్రతిమ బహుకరించి ఆశీర్వదించారు.

## చలో చుంద్రుగొండ

**మద్ది సామెల్ విశ్వహిందూ మహాసంగ్ తెలంగాణ రీజియన్ కోఆర్డినేటర్**



**తొలి సమయం ఇల్లందు నవంబర్ 21:** చలో చంద్రుగొండకు.. మద్ది సామేలు విశ్వహిందూ మహాసంగ్ తెలంగాణ రీజియన్ కోఆర్డినేటర్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ హిందూ మహాసంఘ్ ఆధ్వర్యంలో ఈ నెల 30 వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ లోని లక్ష్యా గార్డెన్ ఫంక్షన్ హాల్లో గిరిజన శివశక్తుల పూజారుల సమస్యలు పరిష్కరించాలని సభ నిర్వహించడం జరుగుతుంది అన్నారు.ఈ సభకు విశ్వహిందూ మహాసంఘ్ పీఠం నుండి గురువులు బల్దేవ్ సింగ్ ఠాకూర్ మరియు జాతీయ ఉపాధ్యాక్షురాలు లిలక్ష్మి ఠాకూర్, లిమహావీర్ కొరవి,అదే విధంగా కొన్ని రాష్ట్రాల నుండి పీఠాధిపతులు హాజరు కానున్నారు.అన్నారు ఈ సభలో పూజారులకి సంబంధించిన హక్కులు, మౌలిక సదుపాయాలు మరియు వారి సమస్యలు మీద సభ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఉద్దేశ్యంతో నిర్వహించడం జరుగుతుంది.అన్నారు ఈ సభకు సుమారు 2,000. మంది పూజారులు హాజరవుతారు.అన్నారు శాంతియుతంగా జరిగే ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పైదా సోము, కుంజా నాగేంద్రబాబు, సిసింద్రీ, వీర్రాజు, వెంకటేష్, పైదా ప్రసాద్, రాజులపాటి ఐలయ్య, ముక్తి మల్లేష్, బొర్రా నాగమణి, కుంజా భవాని, వాసం రాణి, వట్టం వినోద, ఎండీ రంజాన్, సయ్యద్ ఖమ్రుద్దీన్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

## అప్పల బాధతో కుటుంబం ఆత్మహత్య

**ఉరేసుకుని భార్యాభర్తలు మృతి**

**అనంతపురం,నవంబర్21:** అప్పుల బాధలు ఓ కుటుంబాన్ని బలి తీసుకున్నాయి. అప్పుల బాధ భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం... కృష్ణ కిషోర్ (45), భార్య శిరీష (35) తమ ఐదు నెలల చిన్నారితో కలిసి పోలీస్‌స్టేషన్ సమీపంలోని సంతబజారులో నివాసం ఉంటుంన్నారు. ఐదు రోజుల నుంచి వారెవరూ బయటకు రాలేదు.

# పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లింది

**- ఎర్ర జెండా వైపు చూస్తున్న ప్రపంచ యువత**

**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు**





**తొలి సమయం వరంగల్ హసన్‌పర్తి 12:** పెట్టుబడిదారీ వ్యవస్థకు కాలం చెల్లిందని, కమ్యూనిజమే ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. గురువారం హసన్ పర్తి మండల సిపిఐ సమితి సమావేశం నేదునూరి రాజమౌళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రపంచంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రత్యామ్నాయ సిద్ధాంతాన్ని కారల్ మార్క్స్ కనుగొన్నాడని ఆ సిద్ధాంతమే ప్రపంచ ంలో దోపిడీ నుండి మానవాళి విముక్తికి మార్గం చూపిందన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ రోజు రోజుకు సంక్షోభంలో కూరుకుపో తున్నదని, పెట్టుబడిదారీ వ్యవస్థ పతనంతో ప్రపంచ యువత ప్రత్యామ్నాయంగా ఎర్ర జెండా వైపు చూస్తున్న దని తెలిపారు. ఇప్పటికే క్యూబా, వియత్నం, చైనా తదితర దేశాలు కమ్యూనిస్టు దేశాలుగా ఉండి అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని, ఇటీవల అమెరికాలో జరిగిన అధ్యక్ష ఎన్నికలలో పార్టీ ఆఫ్ సోషలిజం అండ్ లిబరేషన్ పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థి క్లాడియ డీల క్రూజ్ కు ఒక లక్షా ఏడువేల ఓట్లు లభించాయని తెలిపారు. అలాగే మన పొరుగు దేశాలైన నేపాల్ లో, శ్రీలంకలో వామపక్ష ప్రభుత్వాలు ఏర్పడ్డాయని తెలిపారు. భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు డిసెంబర్ 26 కు పూర్తి చేసుకు ంటున్నదని అని తెలిపారు. జాతీయ ప్రజాతంత్ర విప్లవం లక్ష్యంగా, సోషలిజం ధ్యేయంగా, సామాజిక న్యాయం లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో సిపిఐ అనేక త్యాగాలు చేసిందని, ఎంతోమంది అమరవీరులను అందించిన చరిత్ర సిపిఐదని అన్నారు. దున్ని వాడికి భూమి దక్కాలని, భూమిలేని నిరుపేదలకు భూమి పంచాలని పోరాడి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిందని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటాన్ని చేపట్టి వేలాది గ్రామాలను విముక్తి చేసిన ఘన చరిత్ర సిపిఐకి మాత్రమే ఉందన్నారు. దేశంలో వామపక్ష పార్టీల ఐక్యతా పోరాటాలను ఉధృతం చేస్తూ, లౌకిక ప్రజాస్వామిక శక్తుల్ని ఏకం చేస్తూ ఇండియా కూటమి ద్వారా ప్రజాస్వామ్య పోరాటాలను నిర్వహించడం జరుగుతున్నదన్నారు. తెలంగాణలో వీరోచిత తెలంగాణ పోరాటాలు నడిపిందని, హసన్ పర్తి ప్రాంతంలో ప్రజల కోసం ఎర్ర జెండా నీడన పోరాడిన పాడి మల్లారెడ్డి, తోకల కొమురా రెడ్డి, పాడి చంద్రారెడ్డి, గంగిళ్ల లింగారెడ్డి, రేణుకుంట్ల ఐలయ్య, నేదునూరి చెన్నయ్య లాంటి వీరులు అమరులై ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని అన్నారు. అలాంటి అమరవీరుల అందించిన స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రజా పోరాటాలను ముందుకు తీసుకు పోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎల్లాపూర్ సిపిఐ కార్యాలయానికి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు శంఖుస్థాపన చేశారు. అలాగే స్థానిక అంగడి స్థలాన్ని, కబ్జాకు గురవుతున్న చేపల హౌస్ ఏరియాను సిపిఐ నాయకులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, గిరిజన రాష్ట్ర కార్యదర్శి మాలోత్ శంకర్, కాజీపేట మండల సిపిఐ కార్యదర్శి మునిగాల బిక్షపతి, బికేఎం యు జిల్లా కార్యదర్శి కర్రె లక్ష్మణ్, సిపిఐ హసన్ పర్తి మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు దోమ రాకేష్, రేణిగుంట్ల రాజయ్య, రేణుకుంట్ల దుర్గా ప్రసాద్, ఎల్లాపూర్ శాఖ కార్యదర్శి షేక్ బాబు, కొత్తగట్టు శ్యాంసుందర్, నూతనంగా గురువారం పార్టీలో చేరిన నేదునూరి సాంబయ్యతో సహా వంగపాడు గ్రామం నుండి మధున జ్యోతి, మడిపల్లి నుండి సాంబరాజు యాదవ్, ఎల్లాపూర్ శాఖ నుండి బుచ్చిరెడ్డి, వడ్లూరి సుధాకర్, వెంకటేశ్వర్లు, ఎల్లాపూర్ మాజీ సర్పంచ్ పాడి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మరో వివాదంలో ఆదానీ గ్రూపు

**- లంచం ఇవ్వచూపారని అమెరికాలో కేసు**

**- ఆరోపణలను తోసిపుచ్చిన ఆదానీ గ్రూపు - భారీగా పడిపోయిన ఆదానీ గ్రూప్ షేర్లు**

**న్యూయార్క్,నవంబర్21:** ఆదానీ గ్రూపు మరో వివాదంలో ఇరుక్కుంది. అదికూడా లంచం కేసు కావడం విశేషం. భారత బిలియనీర్, అదానీ గ్రూప్ సంస్థ ఛైర్మన్ గౌతమ్ అదానీపై లంచం కేసు నమోద య్యింది. ఈ మేరకు అమెరికాలో అభియోగాలు నమోదయ్యాయి. ఈ కంపెనీ అధికారులకు లంచాలు ఇవ్వజూపడమే గాక.. దాని గురించి ఇన్వెస్టర్లకు తప్పుడు సమాచారం ఇచ్చి వారి నుంచి నిధుల సేకరణకు పాల్పడినట్లు న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. దీంతో గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ సహా మరో ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.అదానీ, దాని అనుబంధ సంస్థలు 20 ఏళ్లలో 2 బిలియన్ డాలర్ల లాభం పొందగల సౌరశక్తి సరఫరా ఒప్పందాలను పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు సుమారు 265 మిలియన్ డాలర్లు లంచాలు ఆఫర్ చేసినట్లు ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. అనంతరం అమెరికా, అంతర్జాతీయ మదుపర్లకు తప్పుడు సమాచారం తెలియజేసి నిధులు సమీకరించేందుకు కంపెనీ ప్రయత్నించినట్లు పేర్కొంది. అదానీ గ్రీన్ ఎనర్జీలో అక్రమ మార్గాల ద్వారా.. ఆ కంపెనీ రుణ దాతలు, పెట్టుబడిదారుల నుంచి 3 బిలియన్ డాలర్లకు పైగా రుణాలు, బాండ్లను సేకరించిందని ఆరోపిస్తూ న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపారు. ఇదే సమయంలో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ మరో సివిల్ కేసు నమోదు చేసింది. యూఎస్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించి అదానీ గ్రీన్ ఎనర్జీ అమెరికా ఇన్వెస్టర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకు పైగా సమీకరించిందని అందులో ఆరోపించింది. దీనిపై దర్యాప్తు జరిపి జరిమానాతో పాటు కంపెనీపై ఆంక్షలు విధించాలని రెగ్యులేటర్ కోరింది. అయితే తమపై వచ్చిన ఆరోపణలపై అదానీ గ్రూప్ స్పందించింది. సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి లంచం ఇవ్వజూపారంటూ వచ్చిన అభియోగాలను తోసిపుచ్చింది. అదానీ గ్రూపుపై అమెరికా ప్రాసిక్యూటర్లు చేస్తున్న ఆరోపణలు నిరాధారమని కొట్టి పారేసింది. చట్టాలకు లోబడి తమ గ్రూపు నడుచుకుంటోందని వివరణ ఇచ్చింది. న్యాయపరంగా ముందుకెళ్లే అంశాన్ని పరిశీలిస్తున్నా మని పేర్కొంది.

## యానం బైలు కై..జెడ్పిఎస్ ఎస్ (2008-2009) పూర్వ విద్యార్థుల స్పందన

**12వేల ఖరీదైన సౌండ్ సిస్టం బహుకరణ**

తొలి సమయం పాల్వంచ నవంబర్ 21: యానం బైలు జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్ పూర్వ విద్యార్థులు 2008 ౹2009 బ్యాచ్ కి చెందిన వారు 12,000 ఖరీదు చేసే సౌండ్ సిస్టం ను అందజేసి వారి దాతృత్వాన్ని నిరూపించుకున్నారు మంచి విజ్ఞానాన్ని, చదువులను అందించిన తమ స్కూలు పట్ల స్పందించి తమ వంతుగా సహాయం చెయ్యాలి అనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేయడం



సంతోషంగా ఉన్నది అన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బుడగం రవి, బొప్పిశెట్టి హరీష్, షేక్ హజార్, ఎదునూరి సతీష్ ఆవుల సాగర్, కొంపెల్లి నరేష్ ఏనుగ సంపత్ గుమ్మడి స్వప్న పాఠశాల యాజమాన్యం విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101